ఎల్‌ఆర్‌ఎస్‌ను ఉచితంగా అమలుచేయాలి

నాడు దోపిడీ అని.. నేడు ఇదేం పని?

- మాటమార్చినందుకు క్షమాపణ చెప్పండి
- సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నేతలు

- *ప్రభుత్వం మ్యారేజ్ రెగ్యులరైజేషన్ స్కీం కూడా తీసుకొస్తుందేమో* - సీఎం రేవంత్‌రెడ్డి
- *ఎల్‌ఆర్‌ఎస్ అంటే ప్రజలను దోపిడీ చేయడమే. ప్రజలు తమ సొంత డబ్బులతో కొనుగోలు చేసిన భూములపై రెగ్యులరైజేషన్ పేరుతో ప్రభుత్వం వాటాలు ఎందుకు తీసుకుంటున్నది* - ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- *నో ఎల్‌ఆర్‌ఎస్- నో బీఆర్‌ఎస్ అనాలి. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఎల్‌ఆర్‌ఎస్‌ను ఉచితంగా అమలు చేస్తాం* - ఉత్తమ్ కుమార్‌రెడ్డి
- *ఎల్‌ఆర్‌ఎస్ రూపంలో ప్రభుత్వం ప్రజల రక్త మాంసాలు పీలుస్తున్నది* - సీతక్క

హైదరాబాద్, మార్చి 9 (నమస్తే తెలంగాణ): ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టుగా ఎల్‌ఆర్‌ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలని బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎలాంటి మార్గదర్శకాలు లేకుండా భూములను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శనివారం బహిరంగ లేఖ రాశారు. ఎల్‌ఆర్‌ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలంటూ గతంలో కోర్టుకు వెళ్లిన కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి రాగానే ఆ విషయాన్ని మర్చిపోయారా? అని నిలదీశారు. ఎల్‌ఆర్‌ఎస్ కోసం ఇప్పటికే 25.44 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని, వెంటనే ఉచిత మార్గదర్శకాలు విడుదల చేయాలని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఎల్‌ఆర్‌ఎస్‌ను ఉచితంగా చేస్తామంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వంటి నేతలు ఊదరగొట్టారని పేర్కొన్నారు. ప్రజలపై ప్రేమ ఉందన్న రేవంత్‌రెడ్డి వారిపై ఇప్పుడు ఎందుకు భారం మోపుతున్నారని ప్రశ్నించారు. ప్రజలు సొంత సొమ్ముతో కొనుగోలు చేసిన భూములకు రెగ్యులరైజేషన్ పేరుతో ప్రభుత్వం వాటాలు తీసుకుంటున్నదని నాడు భట్టి చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ లేఖలో ప్రస్తావించారు. 'నో ఎల్‌ఆర్‌ఎస్–నో బీఆర్‌ఎస్' అన్న ఉత్తమ్, ఎల్‌ఆర్‌ఎస్ రూపంలో ప్రజల రక్తమాంసాలను ప్రభుత్వం పీలుస్తున్నదన్న సీతక్క ఇప్పుడేం సమాధానం చెప్తారని నిలదీశారు.

ప్రజలపై రూ. 20 వేల కోట్ల భారం

ఎల్‌ఆర్‌ఎస్ చార్జీల రూపంలో రేవంత్ ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలపై రూ. 20 వేల కోట్ల మేర భారం మోపుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సర్కారు ద్వంద్వనీతికి, పరిపాలనలతో, హామీల అమలులో డొల్లతనానికి ఇది అద్దం పడుతున్నదని దుయ్యబట్టారు. ఒక్కో కుటుంబంపై రూ.లక్ష చొప్పున భారం వేస్తున్నది ప్రజాప్రభుత్వం ఎలా అవుతుందో చెప్పాలని ప్రశ్నించారు.

ప్రజలకు క్షమాపణ చెప్పాలి

ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన తప్పుడు హామీలకు రేవంత్‌రెడ్డి తక్షణం క్షమాపణ చెప్పాలని కేటీఆర్ ఆ లేఖలో డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిత్యం గుర్తుచేస్తూ ప్రధాన ప్రతిపక్షంగా తమ బాధ్యతను నిర్వర్తిస్తామని స్పష్టం చేశారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా ఎల్‌ఆర్‌ఎస్‌పై నిరసనలు చేపట్టామని తెలిపారు.

శనివారం బీఆర్‌ఎస్ పార్టీ వీరపల్లి మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కాంగ్రెస్ తెచ్చిన కరువు

› మొదటిపేజీ తరువాయి...

అని ఎద్దేవా చేశారు. రేవంత్‌కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే మేడిగడ్డను రిపేరు చేసి పంటలకు నీళ్లివ్వాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 3న కేసీఆర్ సీఎం అయ్యుంటే దేశంలోని కాంట్రాక్టర్లందరితో మాట్లాడి మేడిగడ్డను బాగు చేయించి ఉమ్మడి జిల్లాలోని 13 మండలాలకు సాగు, తాగునీరందించే వారని తెలిపారు. మూడు నెలల్లోనే 30 వేల ఉద్యోగాలిచ్చానని రేవంత్ చెప్పుకుంటున్నాడని ధ్వజమెత్తారు. 'పెండ్లికాకముందే.. సంసారం చెయ్యకముందే పిల్లలు పుడతారా? వచ్చి మూడు నెలలే అయ్యింది. ఒక్క నోటిఫికేషన్ ఇయ్యలేదు. కేసీఆర్ ఉద్యోగాలకు కాగితాలు ఇచ్చుకుంటూ ఉద్యోగాలు ఇచ్చానని చెప్పుకునేందుకు సిగ్గు, ఇజ్జత్ అనిపించటం లేదా? అని సీఎంపై మండిపడ్డారు. తెలంగాణను దొంగోడి చేతిలో పెట్టామని, పిచ్చోడి చేతిలో రాయిలా గుంపు మేస్త్రీ పనితీరు ఉన్నదని వ్యాఖ్యానించారు. ప్రజలు మోసపోవాలనే కోరుకుంటారని, మోసపు మాటలే నమ్ముతారని రేవంత్‌రెడ్డి ముందే చెప్పారని అన్నారు.

కేసీఆరే మన బలం

తెలంగాణ గళం, బలం కేసీఆరేనని కేటీఆర్ తేల్చి చెప్పారు. 'ప్రభుత్వంపై కొట్లాడాలంటే మీ దీవెన ఉండాలి. ప్రతి గులాబీ సైనికుడు తానే అభ్యర్థినని, కేసీఆర్ తననే పంపించాడని భావించి 15 రోజులు బాగా కష్టపడితే మంచి ఫలితాలు వస్తాయి. కల్లబొల్లి మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, 420 హామీలు నెరవేర్చకపోతే కాంగ్రెస్‌ను గల్లా పట్టి అడగాలి. ప్రజాక్షేత్రంలో నిలబెట్టి నిలదీయాలి. మనం ప్రశ్నించకపోతే ఐదేండ్లు ప్రజలను మోసం చేసుకుంటూ పోతారు. కాంగ్రెస్ నేతల దొంగ ప్రచారాలను నిలదీయాలి' అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్లమెంటులో ప్రశ్నించే గొంతుక ఉండాలంటే బీఆర్‌ఎస్ జెండా ఎగరాలని, అందుకు పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. భాష రానోడిని ఎంపీగా గెలిపించుకుంటే దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తున్నాడంటూ బండి సంజయ్‌పై ఫైర్ అయ్యారు. పార్లమెంటులో పనులు చెయ్యాల్సింది పోయి దేశం, ధర్మం అంటూ గాల్లో తిరుగుతున్నారని ఆరోపించారు.

'స్థానిక' బాధ్యత నాది

ఈ నెల 12న ఎస్‌ఆర్‌ఆర్ కళాశాలలో నిర్వహించే బీఆర్‌ఎస్ కదనభేరీని విజయవంతం చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో 'మీ అన్నగా మిమ్మల్ని గెలిపించే బాధ్యతను నేను తీసుకుంటా' అని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ప్రతి గ్రామంలో పర్యటిస్తానని వెల్లడించారు. సమావేశంలో నాఫ్‌స్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్ రావు, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మండలాధ్యక్షులు వర్ష కృష్ణహరి, ఎండ్ల సాగర్, చీటి నర్సింగరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బరాజ్‌ల అదనపు సమాచారం ఇవ్వండి

నీటి పారుదలశాఖకు ఎన్‌డీఎస్‌ఏ ఆదేశం

- అధికారులతో జలసౌధలో భేటీ
- మరోసారి భేటీకి నిర్ణయం.. ఢిల్లీకి పయనం

హైదరాబాద్, మార్చి 9 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల అదనపు సమాచారాన్ని అందజేయాలని రాష్ట్ర సాగునీటి పారుదలశాఖ ఉన్నతాధికారులకు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) నిపుణుల కమిటీ ఆదేశించింది. బరాజ్‌ల సమస్యలను గుర్తించి పునరుద్ధరణ చర్యలకు సిఫారసులు చేసేందుకు ఎన్‌డీఎస్‌ఏ నియమించిన ఆరుగురు సభ్యుల నిపుణుల కమిటీ గురు, శుక్రవారాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించింది. శనివారం హైదరాబాద్ జలసౌధకు చేరుకున్న ఆ బృందం రాష్ట్ర ఇంజినీరింగ్ అధికారులతో నిపుణుల కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్, సభ్యులు యూసీ విద్యార్థి, ఆర్ పాటిల్, శివకుమార్‌శర్మ, రాహుల్‌కుమార్ సింగ్, మెంబర్ సెక్రటరీ అమితాబ్ మీనా భేటీ అయ్యారు. తొలుత సాగునీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్‌పాటిల్, ఈఎన్సీ అనిల్ కుమార్,ఈఎన్సీ (ఓఅండ్ఎం) నాగేందర్‌రావుతో సమావేశమయ్యారు. అనంతరం రాష్ట్ర ఇరిగేషన్ అధికారులను ఎవరినీ అనుమతించకుండానే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల ప్లానింగ్, నిర్మాణం, క్వాలిటీ కంట్రోల్, నిర్మాణ ఏజెన్సీలతో వేర్వేరుగా భేటీ అయింది. సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ (సీడీవో) విభాగం అధికారులతో కొద్దిసేపు చర్చించారు. సాయంత్రం 6:30 గంటల వరకు కమిటీ భేటీ కొనసాగింది. సీడీవో, ఓ అండ్ఎం, బరాజ్‌ల నిర్మాణంలో పాల్గొన్న అధికారులతో ప్రత్యేకంగా భేటీ కావాలని నిర్ణయించినట్టు తెలిసింది. ప్రస్తుత నివేదికలన్నీ అధ్యయనం చేసిన అనంతరం తదుపరి సమావేశం సమాచారాన్ని అందిస్తామని ఎన్‌డీఎస్‌ఏ కమిటీ వెల్లడించిందని తెలిసింది. అనంతరం కమిటీ సభ్యులు ఢిల్లీకి వెళ్లారు.

తక్షణ నివారణ చర్యలకు సిఫారసు చేయండి: ఈఎన్సీ అనిల్‌కుమార్

మే చివరి నాటికే మేడిగడ్డ వద్ద వరద ప్రవాహం మొదలవుతుందని,దీంతో బరాజ్ రక్షణకు తక్షణం చేపట్టాల్సిన పునరుద్ధరణ పనులకు సిఫారసులు చేయాలని ఎన్‌డీఎస్‌ఏ నిపుణుల కమిటీకి రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ ఈఎన్సీ అనిల్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. దీనికి కమిటీ సానుకూలత వ్యక్తం చేసిందని సమాచారం. ఇదిలా ఉంటే బరాజ్ రక్షణ చర్యలపై మధ్యంతర నివేదికను వెంటనే ఇవ్వాలని ఎన్‌డీఎస్‌ఏ నిపుణుల కమిటీకి తెలంగాణ వికాస సమితి నేతలు విజ్ఞప్తి చేశారు. టీవీఎస్ ప్రధాన కార్యదర్శి అంరోజు శ్రీనివాస్, నేతలు పులి రాజు, వెంకన్న జలసౌధకు విచ్చేసి కమిటీకి వినతిపత్రం ఇచ్చే ప్రయత్నం చేయగా వారు నిరాకరించారు. దీంతో వారు మీడియాతో మాట్లాడారు.

తెలంగాణ వికాస సమితి సూచనలు

- జూలై నుంచి అక్టోబరు నెలాఖరు వరకు వరద నీరు కొనసాగుతుంది. ఈ కాలంలో ఎన్‌డీఎస్‌ఏ కమిటీ సిఫారసులను అమలు చేయడం సాధ్యం కాదు.
- బరాజ్‌ల రక్షణకు మధ్యంతర నివేదికను వీలైనంత త్వరగా సమర్పించాలి.
- తక్షణ చర్యలు చేపట్టకుంటే మేడిగడ్డ బరాజ్‌లో ప్రస్తుతం బ్లాక్-7కే పరిమితమైన నష్టాలు ఇతర బ్లాకులకు విస్తరించి కూలిపోయే ప్రమాదమున్నది.
- కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో 2024-25 సంవత్సరంలో ఆయకట్టు రైతులు ఖరీఫ్ సీజన్‌కు కచ్చితంగా సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలి.
- కాళేశ్వరం పంపింగ్‌ను నిలిపివేయడంతో భూగర్భజలాలు గణనీయంగా పడిపోయాయి. ఫలితంగా ప్రజలు, పశువులు, ఇతర జంతువులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. ముందుగా బరాజ్‌ల రక్షణ చర్యలు చేపట్టాలి.

హైకమాండ్ అనుమతితోనే బీఆర్‌ఎస్‌తో చర్చలు

- కూటముల్లో లేని పార్టీలతో గతంలోనూ పొత్తులు
- డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్, మార్చి 9 (నమస్తే తెలంగాణ): బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధినేత్రి మాయావతి, హైకమాండ్ అనుమతితోనే బీఆర్‌ఎస్‌తో పొత్తుకోసం చర్చలు జరిపినట్టు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా వెల్లడించారు. మాయావతి చేసిన పోస్టు సారాన్ని అర్థం చేసుకోకుండా చాలామంది తప్పుగా ఊహించుకుంటున్నారని విమర్శించారు. జాతీయ పార్టీతో కానీ, ఎన్డీయే, ఇండియా కూటమితో కానీ పొత్తు పెట్టుకోబోమని మాయావతి గతంలో చాలాసార్లు స్పష్టంగా చెప్పారని గుర్తుచేశారు. తృతీయ ఫ్రంట్ కథనాలను కొట్టిపడేశారు. ఉత్తరప్రదేశ్‌లోనూ ఒంటరిగానే

పోటీచేస్తామని అధినేత్రి చెప్పారని, కూటములతో, పార్టీలతో కలిసి పనిచేయడం గురించి ప్రస్తావించలేదని, ఈ విషయాన్ని గుర్తించాలని సూచించారు. గతంలో మధ్యప్రదేశ్, పంజాబ్ ఎన్నికల్లోనూ జాతీయ పార్టీ ఉన్న కూటమిలో లేని ప్రాంతీయ పార్టీలతోనే పొత్తుపెట్టుకున్నామని, తెలంగాణలోనూ అదే జరిగిందని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్, బీఎస్పీ పొత్తు కోసం ఇటీవల జరిగిన చర్చలకు పార్టీ హైకమాండ్ అనుమతి ఉన్నదని, సీట్ల పంపకంపై స్పష్టత వచ్చే వరకు చర్చలు కొనసాగుతాయని ప్రవీణ్‌కుమార్ స్పష్టం చేశారు.

మరిన్ని వార్తలు ntnews.comలో చూడగలరు

PRATHIBHA INNOWIS IAS
TSPSC GROUP-1
FREE COACHING EWS, SC, ST STUDENTS
EXCLUSIVE PRELIMS BATCH E/M
STARTS ON 11.03.2024 @ 10 AM
INTER + CLAT /IPM / CUET
DEGREE + IAS Ph:7374837937
ప్రతిభ GROUP OF COLLEGES KUKATPALLY, HYD.

ఎస్‌ఎంసీలు లేవు.. గ్రాంట్లు రావు

- బ్యాంకుల్లో మూలుగుతున్న నిధులు
- తీసుకోవాలంటే ఎస్‌ఎంసీ చైర్మన్ సంతకం తప్పనిసరి
- పాత ఎస్‌ఎంసీల రద్దుతో అయోమయంలో హెచ్‌ఎంలు

హైదరాబాద్, మార్చి 9 (నమస్తే తెలంగాణ): స్కూల్ గ్రాంట్.. బడుల్లో రోజువారీ ఖర్చులకు ఈ గ్రాంటే ఆధారం. రిజిస్టర్లు, స్టేషనరీ కొనాలన్నా, విద్యుత్తు, ఇంటర్నెట్ బిల్లులు చెల్లించాలన్నా, పంద్రాగస్టుకో, 26 జనవరికో స్వీట్లు పంపిణీ చేయాలన్నా, పారిశుధ్య కార్మికులకు గౌరవ వేతనం, స్కూళ్లకు మరమ్మతులు చేయాలన్నా ఈ నిధులే కీలకం. కానీ ఈ నిధులున్నా వినియోగించుకోలేని పరిస్థితి రాష్ట్రంలోని స్కూళ్లల్లో నెలకొన్నది. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్‌ఎంసీ)లు మనుగడలో లేకపోవటమే ఇందుకు కారణం. స్కూల్ గ్రాంట్ నిధులను రాష్ట్ర విద్యాశాఖ ఎస్‌ఎంసీ ఖాతాల్లో జమ చేస్తుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఎస్‌ఎంసీ చైర్మన్ పేర్లతో ఉండే జాయింట్ అకౌంట్‌లో జమచేస్తుంది. చెక్‌పవర్ ఇద్దరికీ ఉంటుంది. ఎస్‌ఎంసీల గడువు ముగియగా, ఎన్నికలు నిర్వహించేందుకు పాఠశాల విద్యాశాఖ షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఆ వెంటనే ఎన్నికలను నిలిపివేసింది. మునుగడలో ఉన్న పాత ఎస్‌ఎంసీలను రద్దుచేసింది. దీంతో ఎస్‌ఎంసీలు లేకుండా పోయాయి. మొదటి విడత గ్రాంట్‌ను బ్యాంకుల్లో జమ చేయగా, రెండో విడత ఇంకా మంజూరు కాలేదు. అయితే, ఎస్‌ఎంసీ చైర్మన్లు లేకపోవడంతో నిధులను విత్‌డ్రా చేయలేని పరిస్థితి తలెత్తింది. దీంతో హెచ్‌ఎంలు డోలాయమానంలో పడ్డారు. విద్యాసంవత్సరం, ఆర్థిక సంవత్సరం రెండు ముగింపు దశకు చేరుకోవడంతో విద్యాశాఖ దీనిపై స్పష్టతనివ్వాలని టీచర్ల సంఘాలు కోరుతున్నాయి. పంచాయతీరాజ్, ప్రభుత్వ స్కూళ్లతో పాటు, పీఎంశ్రీ పథకంలో ఎంపికైన స్కూళ్లదీ ఇదే పరిస్థితి. ఈ స్కూళ్లు సైతం స్కూల్ గ్రాంట్‌ను వినియోగించుకోలేకపోతున్నాయి. ప్రైమ్ మినిస్టర్ స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎంశ్రీ స్కూల్స్) పథకానికి ఎంపికైన స్కూళ్లకు పాఠశాల విద్యాశాఖ ఇటీవలే స్కూల్ గ్రాంట్ నిధులను విడుదల చేసింది. రాష్ట్రంలో 543 స్కూళ్లుండగా, 100 శాతం గ్రాంట్స్‌గా రూ.5.13 కోట్లు విడుదల చేసింది. ఎస్‌ఎంసీలు లేకపోవడం ఆయా నిధులను వినియోగించుకోలేని, బిల్లులు చెల్లించలేని పరిస్థితి నెలకొన్నది.

నిధులు తీసుకొనే వెసులుబాటు కల్పించాలి

కొత్త ఎస్‌ఎంసీల ఎన్నికకు షెడ్యూల్ ప్రకటించి, ఎన్నికలను నిలిపివేశారు. పాత ఎస్‌ఎంసీలను రద్దుచేశారు. దీంతో స్కూళ్లకు ఎస్‌ఎంసీలు లేకుండాపోయాయి. కానీ స్కూల్ గ్రాంట్స్‌ను ఎలా విత్‌డ్రా చేసుకోవాలో విద్యాశాఖ తెలపలేదు. విద్యాసంవత్సరం ముగింపునకు చేరుకున్నది. విద్యార్థులు, బడుల శ్రేయస్సు దృష్ట్యా నిధులను బ్యాంకుల నుంచి ఎలా విత్‌డ్రా చేసుకోవాలో స్పష్టమైన ఆదేశాలివ్వాలి. చెక్ పవర్‌ను మరొకరికి ఇచ్చే అంశంపై త్వరగా నిర్ణయం తీసుకోవాలి. దీంతో పాటు రెండో విడత స్కూల్ గ్రాంట్ నిధులను వెంటనే మంజూరు చేయాలి.
– మల్లికార్జున్‌రెడ్డి, హెచ్‌ఎం, హైదరాబాద్

జాయింట్ చెక్‌పవర్ ఉత్తర్వులివ్వాలి

స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్‌ఎంసీ) జాయింట్ చెక్‌పవర్ ఉత్తర్వులు వెంటనే ఇవ్వాలి. డిసెంబర్ 31 నుంచి ఎస్‌ఎంసీలు రద్దుకావడంతో గతంలో విడుదలైన నిధులు విత్‌డ్రా చేసుకోవడం సాధ్యపడటం లేదు. మిగిలిన 50శాతం నిధులు, 100శాతం స్కూల్ కాంప్లెక్స్, ఎంఆర్సీ గ్రాంట్స్‌ను వెంటనే విడుదల చేయాలి. 2023 -24 విద్యాసంవత్సరం యూనిఫారాల కుట్టుకూలీ చార్జీలను కూడా రిలీజ్ చేయాలి.
– రాజభాను చంద్రప్రకాశ్, గెజిటెడ్ హెచ్‌ఎం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు

కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనాలివ్వాలి

- టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు జగదీశ్వర్ డిమాండ్

కరీంనగర్ కలెక్టరేట్, మార్చి 9: రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలను వెంటనే విడుదల చేయాలని టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన కరీంనగర్‌లోని యూనియన్ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కొన్ని జిల్లాల్లో రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ విడుదలలో జాప్యం జరుగుతున్నదని తెలిపారు. నెల నెలా వేతనాలందక వారి కుటుంబాలు వైద్య ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నాయని చెప్పారు. ఇప్పటికైనా వేతనాలు, పెన్షన్ల విడుదలలో జాప్యం లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దారం శ్రీనివాస్‌రెడ్డి, సంగెం లక్ష్మణ్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగుల నర్సింహస్వామి, కోశాధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

పోటీ చేయం: కమల్ హాసన్

చెన్నై, మార్చి 9: త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో 'మక్కల్ నీది మైయమ్' (ఎంఎన్ఎం) పోటీ చేయటం లేదని ఆ పార్టీ చీఫ్, ప్రముఖ నటుడు కమల్ హాసన్ తాజాగా ప్రకటించారు. అయితే తమిళనాడులో తమ మిత్ర పక్షమైన అధికార 'డీఎంకే'కు తాము మద్దతు తెలుపుతున్నామని, డీఎంకే అభ్యర్థుల తరఫున తమ పార్టీ శ్రేణులు ప్రచారం చేస్తాయని ఎంఎన్ఎం ప్రధాన కార్యదర్శి అరుణాచలం తెలిపారు. శనివారం డీఎంకేతో కమల్‌హాసన్ సమావేశం అనంతరం ప్రకటన విడుదల చేశారు. డీఎంకేకు మద్దతు ఇచ్చినందుకు, ఒక రాజ్యసభ స్థానం ఇస్తామని డీఎంకే హామీ ఇచ్చిందని వెల్లడించారు.

క్లస్టర్ డెవలప్‌మెంట్, MSE - CDPపై రాష్ట్ర స్థాయి అవగాహన కార్యక్రమం మరియు వర్క్‌షాప్
MSME Development & Facilitation Office
నిర్వహించువారు
MSME–డెవలప్‌మెంట్ & ఫెసిలిటేషన్ ఆఫీస్, హైదరాబాద్
తేది: 13-03-2024 సమయం: సా. 5 గం. నుండి రా. 8 గం. వరకు
వేదిక: హోటల్ ది ప్లాజా, బేగంపేట, హైదరాబాద్
కార్యక్రమ ముఖ్యోద్దేశం:
➤ రాష్ట్రంలోని MSME యూనిట్లు, MSME అసోసియేషన్లు, ఇండస్ట్రియల్ ఎస్టేట్స్, FPOs/MSME క్లస్టర్స్ కొరకు MSE-CDP పథకం యొక్క ప్రయోజనాలపై అవగాహన కల్పించడం.
➤ ప్రతి MSME క్లస్టర్ కోసం రూ. 30.00 కోట్ల వరకు గల ప్రాజెక్ట్ వ్యయానికి 85% వరకు ప్రభుత్వ నిధులు వినియోగించి కామన్ ఫెసిలిటీ సెంటర్లు నెలకొల్పుట మరియు నూతన ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పార్కులు సృష్టించుట.
➤ సాంకేతికత, నైపుణ్యాలు & నాణ్యత, మార్కెట్ సౌలభ్యం, సర్క్యులర్ ఎకానమీ-వ్యర్థం నుండి సంపద మొ|| వంటి సాధారణ సమస్యలను తెలియజేస్తూ MSMEల సుస్థిరత మరియు వృద్ధికి మద్దతునిచ్చుట.
అర్హత: ఉద్యం సర్టిఫికెట్ కలిగిన MSMEలు 12-03-2024లోగా clustermsmeapts@gmail.comకు ఇమెయిల్ పంపుట ద్వారా కార్యక్రమం కొరకు నమోదు చేసుకోవచ్చు. సంప్రదించండి: అసిస్టెంట్ డైరెక్టర్/మొబైల్: 7010311021
మొదట వచ్చిన వారికి మొదటి నమోదు ప్రాతిపదికపై ఆధారపడి పై కార్యక్రమానికి ప్రవేశం ఉంటుంది

మద్యం డిపో ఎదుట వ్యాపారుల నిరసన

- వ్యాట్ నిలిపివేయాలని ఆందోళన
- అప్పటివరకు కొనుగోళ్లు చేపట్టబోమని స్పష్టీకరణ

వైరాటౌన్, మార్చి 9 : మద్యం అమ్మకాలపై అదనంగా వసూలు చేస్తున్న వ్యాట్‌ను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం జిల్లా వైరా ఐఎంఎల్ డిపో ఎదుట మద్యం షాపుల నిర్వాహకులు శనివారం నిరసనకు దిగారు. వ్యాపారులు మద్యం కొనుగోళ్లను నిలిపివేయడంతో డిపో వెలవెలబోయింది. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా వైన్స్ అండ్ బార్ అసోసియేషన్ కన్వీనర్ గుర్రాల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. మద్యం వ్యాపారులు అమ్మకాలపై జీఎస్టీ, ఇతర పన్నులు కట్టలేక ఇప్పటికే ఇబ్బందులు పడుతున్నారని, దీనికి అదనంగా వ్యాట్ పేరుతో మరో ఏడు శాతం పెంచడంతో తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. పాత విధానాన్ని అమలు చేయడంతోపాటు వ్యాట్‌ను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు మద్యం కొనుగోళ్లను నిలిపివేస్తామని హెచ్చరించారు. అనంతరం ఐఎంఎల్ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. నిరసనలో వైన్స్ అండ్ బార్ అసోసియేషన్ జిల్లా నాయకులు గొర్రెపాటి నరేశ్, సుబ్బారావు, వైన్‌షాపు నిర్వాహకులు పాల్గొన్నారు.

మూడు నెలలుగా జీతాల్లేవ్!

› మొదటిపేజీ తరువాయి...

ప్రతి నెల జీతాలు సరిగ్గా ఇస్తుంటే, తెలంగాణలో మాత్రం కేంద్ర నిధులు రాలేదని ప్రభుత్వం చెప్పటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన బాట పట్టేందుకు మెడికల్ ఆఫీసర్లు, ఎంఎల్‌హెచ్‌పీలు సిద్ధమవుతున్నారు. ఇదే జరిగితే, మండల, పల్లె ప్రజలకు వైద్యసేవలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నది. రెండేండ్ల కిందట ఎన్‌హెచ్‌ఎం కింద మెడికల్ ఆఫీసర్లు, ఎంఎల్‌హెచ్‌పీలు, సెకండ్ ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలను నియమించారు. వీరికి 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం జీతాలు చెల్లించాలి. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వీరికి నెలనెలా జీతాలు అందాయి. కానీ, కొత్త ప్రభుత్వం వచ్చాక వేతనాలు అందటం లేదు. ఈ మార్చి 20 వస్తే మొత్తం నాలుగు నెలల జీతాలు పెండింగ్‌లో ఉంటాయి. దీనిపై ఇప్పటికే వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి లిఖితపూర్వక విజ్ఞప్తి చేసినా, వైద్య సిబ్బందికి న్యాయం జరగటం లేదు. ఎన్‌హెచ్‌ఎం కింద నియమితులైన ఆశ వర్కర్లకు ఒక నెల, సెకండ్ ఏఎన్‌ఎంలకు 2 నెలల వేతన బకాయిలను ప్రభుత్వం చెల్లించాల్సి ఉన్నది.

పల్లె ప్రజలు ఆగమయ్యే పరిస్థితి

పీహెచ్‌సీలో మెడికల్ ఆఫీసర్, పల్లె దవాఖానల్లో ఎంఎల్‌హెచ్‌పీలు కీలక పాత్ర పోషిస్తారు. పీహెచ్‌సీలకు వచ్చే ప్రతి రోగిపై మెడికల్ ఆఫీసర్ నిఘా ఉంటుంది. అవసరమైన వైద్య పరీక్షలు చేస్తారు. తోటి సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ రోగికి కావాల్సిన సేవలు అందేలా చూస్తారు. ఒక్క మాటలో చెప్పాలంటే మెడికల్ ఆఫీసర్ పనితీరుపైనే సదరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనితీరు అధారపడి ఉంటుంది. పల్లె దవాఖానల్లోనూ ఉంటుంది. ప్రజలు ఇబ్బంది పడొద్దని మూడు నెలలుగా జీతాలు అందకపోయినా వీళ్లు ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తూ వచ్చారు. అయితే, ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ రాకపోవటంతో ఆందోళన చేపట్టేందుకు సిద్ధం అవుతున్నారు. అదే జరిగితే మండల, పల్లె ప్రజలకు ప్రభుత్వ వైద్యసేవల్లో ఇబ్బందులు తలెత్తుతాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వేతన బకాయిలు చెల్లించాలని కోరుతున్నారు. లేకపోతే ఆందోళన బాట పడతామని హెచ్చరిస్తున్నారు.

గుమ్మడిదొడ్డికి ఏమైంది?

ఊరంతా బాధితులే

- వైరల్ ఫీవర్, కీళ్ల నొప్పులు
- రక్త నమూనాల్లో నిర్ధారణ కాని వ్యాధి
- 12 రోజులైనా కన్నెత్తి చూడని డీఎంహెచ్‌వో?
- 70కి చేరిన బాధితుల సంఖ్య

వాజేడు, మార్చి 9 : ములుగు జిల్లా వాజేడు మండలం గుమ్మడిదొడ్డి గ్రామంలోని ప్రతి ఇల్లూ మంచాన పడింది. గ్రామస్థులు తెలియని రోగంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మోకాళ్లు, కీళ్ల నొప్పులు, వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్నారు. ఈ గ్రామ జనాభా 300 కాగా దాదాపు 70 కుటుంబాలు ఉంటాయి. 12 రోజుల క్రితం ముగ్గురితో మొదలైన బాధితుల సంఖ్య ప్రస్తుతం 70కి చేరింది. స్థానిక వైద్యాధికారులు గ్రామానికి వచ్చి వైద్యం అందించినా పరిస్థితిలో మార్పు రాలేదు. ఇప్పటికే రక్త నమూనాలు సేకరించి ములుగు జిల్లాకేంద్రంలోని టీహబ్‌కు పంపగా ఇప్పటివరకు వ్యాధి నిర్ధారణ కాకపోవడంతో ఏం జరుగుతున్నదో తెలియక గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల కలెక్టర్ ఇలా త్రిపాఠి సైతం మెరుగైన వైద్యసేవలందించాలని వైద్యాధికారులను ఆదేశించడంతోపాటు ప్రతి ఒక్కరూ భౌతికదూరం పాటిస్తూ మాస్కులు ధరించాలని సూచించారు. ఇంత జరుగుతున్నా జిల్లా వైద్యాధికారి మాత్రం గ్రామం వైపు కన్నెత్తి చూడటం లేదు. ప్రజలు ఏ వ్యాధితో బాధపడుతున్నారు? తీసుకోవాల్సిన చర్యలు ఏంటి? మెరుగైన వైద్యం కోసం ఎక్కడికైనా తరలించాలా? ఇక్కడే ఉంచి వైద్యం అందించాలా? అనే దానిపై వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించకపోవడం విమర్శలకు తావిస్తున్నది. అయితే డీఎంహెచ్‌వో సెలవులో ఉండి రావడం లేదా? అనే సందేహాలు ఉన్నాయి. తాజాగా కలెక్టర్ ఆదేశాల మేరకు డిప్యూటీ డీఎంహెచ్‌వో విపిన్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం వాజేడు వైద్యాధికారుల బృందం గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించింది. బాధితులను గుర్తించి రక్త నమూనాలను జిల్లాకేంద్రానికి పంపారు. అలాగే పీహెచ్‌సీని సందర్శించి రిజిస్టర్లను పరిశీలించారు. ఇప్పటివరకు సేకరించిన రక్త నమూనాల నమూనాలపై ఆరా తీయడంతోపాటు అందిస్తున్న చికిత్స గురించి అడిగి తెలుసుకొని సిబ్బందికి పలు సూచనలు చేశారు.

MSME-TOOL ROOM, HYDERABAD
(CENTRAL INSTITUTE OF TOOL DESIGN)
(A Government of India Society, Ministry of MSME)
Balanagar 'X' Roads, Hyderabad-500037, Telangana State, INDIA.
ADMISSIONS FOR DIPLOMA COURSES

S. No	Course Details	Eligibility for Admission	Age Limit	Duration of Study
1	Diploma in Tool, Die & Mould Making (DTDM)	10th Pass with 50% for General & 45% for SC / ST	Minimum 15 years Maximum 19 years	4 Years
2	Diploma in Electronics & Communication Engineering (DECE)	10th Pass	Maximum 19 years	3 Years
3	Diploma in Automation & Robotics Engineering (DARE)			3 Years
4	Diploma in Production Engineering (DPE)			3 Years

HOW TO APPLY : Candidates can apply online at CITD website under the link 'Diploma Admissions - 2024' or Scan the QR Code or can download the application form and send the filled in form along with attachments to "The Principal Director, CITD, Balanagar, Hyderabad – 500 037, Telangana" Superscribing the application as "Application for Diploma Admissions – 2024" before the last date.
IMPORTANT DATES
▸ Commencement of Online Application : 01-03-2024 (Friday) from 11:00 AM
▸ Closing of Application : 20-05-2024 (Monday) till 05:00 PM
▸ Date of Entrance Exam (Tentative) : 26-05-2024 (Sunday)
▸ Centre for Entrance Examination : Hyderabad
Further details can be obtained from prospectus available on Institute website 'www.citdindia.org' under the link "Diploma Admissions - 2024"
CONTACT DETAILS : Admission Desk, Diploma Block, Ph No. 9502405170. E-Mail-training@citdindia.org, Website: www.citdindia.org
Sd/- PRINCIPAL DIRECTOR